నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

విద్యతోనే ఉన్నత స్థాయికి : ఎంపీపీ



నవతెలంగాణ- నకిరేకల్

పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఒకటే మార్గమని స్థానిక ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కడపర్తి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన యూనిఫామ్, నోట్ బుక్స్ అందించి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందజేస్తుందని పేర్కొన్నారు. పేద వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పుష్పాంజలి, గ్రామస్తులు తోడుసు సైదులు, ఉపాధ్యాయ బృందం, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1985-1986 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన నీలకంఠం ఉమామహేశ్వరి(9.0 జీపీఏ), ఏర్పుల వాసవి (8.8 జీపీఏ)లకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున నగదును అందజేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థి విద్యాసాగర్ కూతురు వల్లందాసు నిషిత రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, గ్రామ మాజీ సర్పంచ్ మరి జలంధర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం, ముద్దసాని రమణారెడ్డి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఆవుల మంజుల జానయ్య, వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ పాల్గొన్నారు.

కార్మిక శాఖను సమీక్షించాలి

- కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి సమయం సరిపోలేదాని ప్రశ్నించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళీగా ఉండి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇస్తామని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు ప్రకటించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, వీవోఏలకు వేతనాలు పెంచాలని, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాల లో మరణించిన వారికి ఆరు లక్షల నుంచి పది లక్షలకు, సాధారణ మరణం చెందిన వారికి లక్ష ముప్పై నుండి 5 లక్షలకు, ప్రసూతి, వివాహ కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఐటీయూ ఇప్పటివరకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాలయాపన చేయకుండా వెంటనే స్పందించాలని యెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, ఎండి సలీం, ప్రమీల, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి,జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, మండల కన్వీనర్లు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామ్మూర్తి, జిట్టా నగేష్, అద్దంకి నరసింహ, గురువయ్య , భీమగాని గణేష్, భూలక్ష్మి, సులోచన, కేశవులు,కత్తుల యాదయ్య, కట్ట బక్కయ్య, నగేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌గా నారాయణరెడ్డి

- కలెక్టర్ హరిచందన దాసరి బదిలీ
- రెండున్నరేండ్లు జాయింట్ కలెక్టర్ గా పని చేసిన నారాయణరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బదిలీ అయ్యారు. ఈమె స్థానంలో నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ గా చింతకుంట నారాయణరెడ్డి రానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పాలనా సంస్కరణల్లో భాగంగా శనివారం రాష్ట్రంలో భారీ ఎత్తున కలెక్టర్లను బదిలీ చేసింది. ఈ బదిలీలో భాగంగా ప్రస్తుతం పనిచేస్తున్న దాసరి హరిచందనను బదిలీ చేయగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న చింతకుంట నారాయణరెడ్డిని నల్గొండ జిల్లాకు బదిలీ చేసింది. నూతన కలెక్టర్‌గా రానున్న నారాయణరెడ్డి కి జిల్లాపై పూర్తి పట్టు ఉంది. నారాయణరెడ్డి 11 అక్టోబర్ 2016 నుండి 4 మార్చి 2019 వరకు నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ గా రెండున్నర సంవత్సరాల పాటు పని చేశారు. బదిలీ అయిన కలెక్టర్ దాసరి హరి చందన కేవలం ఐదు నెలలపాటు నల్లగొండ కలెక్టర్ గా విధులు నిర్వహించారు. 8 జనవరి 2024 న నల్లగొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో, క్రింది స్థాయి ఉద్యోగులను కలుపుకొని పోయి జిల్లాలో తనకంటూ మంచి పేరును తెచ్చుకుంది. హరిచందన కలెక్టర్ గా పార్లమెంట్ ఎన్నికలను, వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను సమర్థవంతంగా నిర్వహించింది. మూడు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన దాసరి హరిచందన ఎన్నికల నిర్వహించడంలో పూర్తిగా విజయవంతమైంది.

తొమ్మిదవ కలెక్టర్ గా....

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నల్లగొండ జిల్లా 9 వ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను నారాయణరెడ్డి చేపట్టనున్నారు. రెండు రోజులు సెలవులు కావడంతో బుధవారం లేదా గురువారం నాడు జిల్లా కలెక్టర్ గా నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న హరిచందన దాసరి కి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పోస్టింగ్ మాత్రం ఇవ్వలేదు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ- నకిరేకల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల పట్టణ కమిటీల సమావేశం మర్రి వెంకటయ్య సాకుంట్ల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలన్నారు. ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు వానాకాలం నుండి రైతు భరోసా అమలు చేయాలన్నారు. రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీల పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో విసుకు చెందిన ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే తమ ఆశలు నెరవేరుతాయన్న ఉత్సాహంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రభుత్వం వాటిని విస్మరించకుండా ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, చెన్నబోయిన నాగమణి, ఒంటిపాక కృష్ణ , యార్కలి అంజయ్య, గింజల లక్ష్మి, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, గురుజస్వరూప, అక్కెనపల్లి సైదులు, జిల్లా ఉపేందర్, ఇందిరా, పాలడుగు పరమేష్, పాలడుగు రాములు, ఒంటెపాక నాగార్జున పాల్గొన్నారు.



165 బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ జారీ :ఎంవీఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రవాణాశాఖ పరిధిలోని 230 ప్రయివేటు పాఠశాలల బస్సులలో 165 బస్సులకే తనిఖీ చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చినట్టు మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. వీరాస్వామి తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంకా 65 బస్సులు ఫిట్‌నెస్ పొందలేదన్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా విద్యార్థులను తీసుకుని రోడ్డుపైకివస్తే చట్ట ప్రకారం చర్యలు, కేసులు నమోదు చేసి స్వాధీనం తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల ఫిట్‌నెస్ గడువు మే 15న ముగిసిందన్నారు. బస్సులకు అవసరమున్న రిపేర్లు, జనరల్ సర్వీస్ ఇంజిన్ ఆయిల్, గేర్ ఆయిల్ మార్చుకుని, ఫోర్ వీల్ హబ్ సర్వీసింగ్, స్టీరింగ్, సస్పెన్సెస్, వైపర్ బ్లేడ్స్, ఎలక్రికల్ సిస్టం చెక్ చేసుకుని రావాలన్నారు. విండ్ షీల్డ్ గ్లాసెస్, సైడ్ గ్లాసెస్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. స్పీడ్ 60 కిలో మీటర్లకు మించవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, బస్సుకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. విద్యార్థులను దించే, ఎక్కించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు 334 మంది హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం శనివారం మొదటిసారిగా నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు 334మంది హాజరయ్యారు.వివిధ సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ చేరేందుకు 399 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 334 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షను రెండు విడతలుగా నిర్వహించారు. బిజినెస్ మేనేజ్మెంట్‌లో 149, బయోటెక్నాలజీ 19, కామర్స్ 81, కెమిస్ట్రీ 37, బయో కెమిస్ట్రీ 7, సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ 43, మ్యాథమెటిక్స్ లో 29 హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ప్రాథమిక కీ ను 21 జూన్ విడుదల చేయనున్నట్లు, తుది కీను జూలై 2న విడుదల చేయనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు. పరీక్ష నిర్వహణపై అభ్యంతరాలు జూన్ 26వ తేదీలోపు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో తెలియపరచ వచ్చునని అన్నారు. పరీక్ష నిర్వహణను రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, ఓఎస్‌డి ఆచార్య అంజిరెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సూపరింటెండెంట్ కే.అరుణప్రియ పర్యవేక్షించారు.

వసంత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- బంజారా ఉద్యోగుల సంఘం దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైద్రాబాద్ మియాపూర్ లోని నడిగడ్డ తండాకు చెందిన భానోతు వసంతకు అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు తక్షణం గుర్తించి ఉరిశిక్ష విధించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.శనివారం మిర్యాలగూడలో విలేఖర్లతో మాట్లాడుతూ బతుకుదెరువు కోసం మహబూబ్ బాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడబంగ్లా మండలం ఎల్లంపేట పంచాయతీ లక్ష్మానాయక్ తండ నుండి 20రోజుల క్రితం హైద్రాబాద్ మియాపూర్ కూలి పనులకు వచ్చారు.ఇంటి నుంచి దుకాణం దగ్గర వెళ్లిన 12 యేండ్ల మైనర్ బాలికపై అత్యాచారం హత్య చేసిన అనంతరం ఆనావళ్ళు కనబడకుండా దహనం చేయడం దుర్మార్గమని చర్య అని పేర్కొన్నారు. బాలిక ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గిరిజనులపై దాడులు నిత్యం ఎక్కడో ఒక చోట కొనసాగుతూనే ఉన్నాయని ప్రభుత్వం అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోని భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్,శంకర్,హరి, కొట్య,మోతీలాల్, జమ్ల,గోపి, సైదా నాయక్‌పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-దేవరకొండ



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పోలే వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందువల్ల దళారీల చేతిలో మోసపోకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి, నాసిరకమైన మందులు అరికట్టాలన్నారు. వానాకాలం రైతుబంధు డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేయడం వల్ల పండించిన పంట వడ్డీలకే సరిపోతుందన్నారు. రెండు లక్షల రుణమాఫీని ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని కోరారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. ఆస్పత్రికి రోజుకు 1000 నుండి 1200 ఓపి రోగులు వస్తున్నారని, ఆసుపత్రి అప్గ్రేడ్ చేసి నాణ్యమైన వైద్యం అందించి, వెనుకబడినటువంటి దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ఈ సౌకర్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండి మైనుద్దీన్, ఉప్పునూతల వెంకటయ్య, ఎస్. కనకాచారి, నూనె రామస్వామి ,దీప సుదర్శన్ రెడ్డి, బొమ్మ అచ్చయ్య, నూనె వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు ఇవ్వాలని పోస్టల్ బాధితుల ఆందోళన



నవతెలంగాణ-నల్లగొండ

నాగార్జునసాగర్ పైలాన్ పోస్ట్ ఆఫీస్ లో సబ్ పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహించిన రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి సుమారు ఆరు నెలల క్రితం కోటిన్నరకు పైగా పోస్టల్ ఖాతాదారుల సొమ్మును కాజేసిన విషయం తెలిసిందే దీనిపై విచారణ చేపట్టిన పోస్టల్ ఉన్నతాధికారులు ఆరు నెలల సమయం గడుస్తున్న కాలయాపన చేస్తూ తమ డబ్బును ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పోస్టల్ ఖాతాదారుల బాధితులు శనివారం పోస్ట్ ఆఫీస్ వద్ద తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆరు నెలల సమయం గడుస్తున్న ఇంకా ఖాతాదారుల ఖాతాల ఎంక్వయిరీ నడుస్తుందని ఇటు పోస్టులో ఉన్నత అధికారులు, పోలీస్ వర్గాలు చెబుతుండటంతో ఖాతాదారులు సొమ్ము వస్తదా రాదా అనే ఆందోళనలో మానసిక ఒత్తిడికి గురౌవుతున్నామని తెలిపారు. గతంలో ఈ తరహాలోనే మానసిక ఒత్తిడికిలోనై గుండా మల్లికార్జున అనే ఖాతాదారుడు గుండెపోటుతో చనిపోయాడని ఖాతాదారులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఇకనైనా పోస్టల్, పోలీస్ ఉన్నత వర్గాలు జోక్యం చేసుకొని త్వరగా తమకు న్యాయం చేయాలని, లేనియెడల తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఖాతాదారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బాధితులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్, ఇంటి స్థలం ఇవ్వాలి

నవతెలంగాణ-చండూర్

తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని మలిదశ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి కోరారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అనేకమంది జైలుకు వెళ్లారని, వారిని గుర్తించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. చాలామంది పేద కుటుంబానికి చెందిన వారని పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్ బట్టి విక్రమార్క నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి బట్టి విక్రమార్కకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మూడవత్ మంగ్య నాయక్, నరేష్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

కల్తీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నాంపల్లి

కల్తీ విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లిచంద్రమౌళి కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విత్తన ఉత్పత్తి రాష్ట్రంగా పేరొందిన తెలంగాణలో ఏటా నాణ్యతలేని విత్తనాలు ఎరువుల వల్ల వేల ఎకరాల్లో పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని వ్యవస్థీకృతంగా బలపడిన కల్తీ వ్యాపారం సాగుతుందని అన్నారు. గత సంవత్సరం క్వింటాళ్లకొద్దీ కల్తీ విత్తనాలు పట్టుకున్న కేసులలో ఒక్క లైసెన్స్ కూడా రద్దు చేయలేదన్నారు. పీడీ యాక్ట్ ఉపయోగించలేదన్నారు. ఈ సంవత్సరమైనా కల్తీ విత్తనాలు, ఎరువులు లేకుండా నాణ్యమైన విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని, ఎమ్మార్పీ రేట్లకే కొనుగోలు చేయాలని అదనపు డబ్బులు వసూలు చేస్తున్న షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల పరిహారాల గణాంకాలు సేకరించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని రాష్ట్ర అవసరాల మేరకు పంటలను ఉత్పత్తి చేయడానికి శాస్త్రీయ వ్యవసాయ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు గిట్టుబాటు చట్టం చేయాలని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, కే ముఖేష్, వెంకటయ్య పాల్గొన్నారు..

ఎస్‌జీటీ ఉపాధ్యాయుల నిరసన



దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు తగిన న్యాయం జరగాలని ప్రాథమిక ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పడమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన , సాయంత్రం ముగింపు సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌జీటీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరందాసు రామదాసు మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులలో గతంలో ప్రకటించినట్లు ఎస్‌జీటీల పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 11,12 ల ప్రకారం మాత్రమే పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పోస్టులను భర్తీ, గతంలో మాదిరిగా ఉపాధ్యాయులకు నెలనెల ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు, ప్రమోషన్ రాకుండా 12 సంవత్సరాల స్కేల్ తీసుకున్న ప్రతి ఎస్జిటి కి స్కూల్ అసిస్టెంట్ హోదాను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాదబాయి, జ్యోతి, శ్రీదేవి, సరిత, సంధ్య, మౌనిక, శశికుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : నేడు జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు గట్టుప్పల మండలంలోని తెరట్టుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రాథమిక ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ.. నేడు జరుగుతున్న ఉపాధ్యాయ పదోన్నతులలో గతంలో ప్రకటించినట్లు ఎస్‌జీటీలకు పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించి పదోన్నతులు కల్పించాలన్నారు. జీవో నెంబర్ 11,12 ల ప్రకారం మాత్రమే పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ నిరసనలో ప్రాథమిక ఉపాధ్యాయులు మేకల నరసింహ, పేర్వాల రాణి, బురుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి వారాంతపు సొంత వేలంపాట రూ.774000

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంతను అధికారులు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. ఈ మేరకు అనంతుల వెంకన్న ఏడు లక్షల 74 వేల రూపాయలకు పాట పాడి సంత వేలాన్ని దక్కించుకున్నాడు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఒక లక్ష 25 వేల రూపాయలు అదనంగా గ్రామపంచాయతీకి లాభం చేకూరింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రమణారెడ్డి, గ్రామ కార్యదర్శి భీమారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

సత్యం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చివ్వేంల



బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యంజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి, ఆశీర్వదించారు. అనంతరం సత్యం గ్రామమైన వట్టి ఖమ్మం పహాడ్‌లో అన్నదానం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లా బిఆర్ ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు ధరావత్ బాబు నాయక్, కడారి సతీష్, బత్తుల ప్రసాద్, భూక్య నాగు నాయక్, వీరన్న, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నైరాశ్యంలో బీఆర్ఎస్

- ఉమ్మడి జిల్లాలో కనిపించని పెద్దలు
- జోష్‌లో ఉన్న కాంగ్రెస్
- సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధపడుతున్న ఆశావహులు



నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో రాజకీయాలు తారుమారై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారింది. ప్రధానంగా బీఆర్ఎస్‌పార్టీలో రాజకీయ ఉద్దండులు గా పేరుగాంచిన బడా నేతలు పరాజయం పాలుకావడంతో పార్టీ దిక్కు కోల్పోయినట్లు అయ్యింది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల ఓటమి నుండి బీఆర్ఎస్ ఇంకా తేరుకోక ముందే వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ, భువనగిరి స్థానాల్లో ఓటమి చెంది నిరాశనిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఇదిగాక ఈ ఎన్నికల్లో అన్ని చోట్ల కూడా బీఆర్ఎస్‌మూడవ స్థానానికి పడిపోవడంతో కార్యకర్తలు మరింతగా కృంగిపోయారు.అనంతరం ఇటీవలే జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కూడా కోల్పోవడంతో పాటు ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించడంతో వరుస ఓటముల దెబ్బలతో ఉమ్మడి జిల్లాలో బి.ఆర్.యస్ కకావికలమైంది. ఈ క్రమంలోనే పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పాల్సిన అధినాయకులు హైదరాబాద్ కె పరిమితం కావడంతో సూర్యాపేట నుండి గెలిచిన బి.ఆర్.యస్ కు చెందిన ఏకైక ఎమ్మెల్యే, మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో అంతా తానై పార్టీని భుజాన మోస్తున్నారు. సూర్యాపేట లో జగదీష్ రెడ్డి మినహాయిస్తే మిగతా 11 నియోజకవర్గాలలో బి.ఆర్.యస్ పార్టీ ఘోరంగా ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ 11 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. కాగా ఓటమి చెందిన నాయకులు ఇంకా ఆ షాక్ నుండి తేరుకోలేని పరిస్థితి లో కనిపిస్తున్నారు. ప్రధానంగా తుంగతుర్తి లో ఓటమి చెందిన గాదరి కిషోర్ కుమార్ మాత్రం అడపాదడపా పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలతో పాటు జగదీష్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఆయన వస్తూ పోతున్నారు.కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించకుండా నియోజకవర్గానికి అంటీముట్టనట్లు ఉంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులకు అండ లేకుండా పోయింది. ఓటమి అనంతరం నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా ఉండడం పట్ల పలువురు మండిపడుతున్నారు.రానున్న సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలో పోటీచేసే ఆశావహుల్లో నైరాశ్యం నెలకొంది. ప్రధానంగా ఇక్కడ పార్టీకి పెద్ద దిక్కు కరువైంది. ఇక కోదాడ లో బొల్లం మల్లయ్య యాదవ్ టిక్కెట్ ఇవ్వొద్దని మెజార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యతిరేకించిన అధినేత కేసీఆర్ ఆయనకే టిక్కెట్ ఇవ్వడం మల్లయ్య యాదవ్ ఘోరంగా ఓటమి చవిచూసిన విషయం తెల్సిందే.పార్టీ ఓటమి అనంతరం నియోజకవర్గానికి నాయకుడు లేకుండా పోయాడు.రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు తప్పితే ఇక్కడ ఎలాంటి ప్రోగ్రామ్స్ జరుగని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పార్టీలో ఉన్న కొందరు కాంగ్రెస్ లో చేరుతున్నారు. మిగతా వారు నియోజకవర్గంలో పట్టిపట్టనట్టు ఉంటున్నారు.ఇకపోతే హుజూర్నగర్ నుండి పోటీ చేసే ఓడిన సైదిరెడ్డి బీజేపీ లోకి వెళ్లడంతో ఇక్కడ పార్టీకి దిక్కుమొక్కు లేకుండా పోయింది. పార్టీకి ఆసరా లేకుండా పోయిందనే విమర్శలు నెలకొన్నాయి. ప్రస్తుతం జగదీష్ రెడ్డే ఈ నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. హుజూర్నగర్ లో అండగా ఉండే నాయకుడు లేకపోవడం... కోదాడ,తుంగతుర్తిలో నియోజకవర్గాలలో ఓటమి పాలైన వారు పూర్తిస్థాయిలో సమయాన్ని కేటాయించక పోవడంతో ఇక్కడ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి గురవుతున్నారు.....ఈ క్రమంలో జగదీష్ రెడ్డి నియోజకవర్గాలలో పర్యటిస్తూ కార్యకర్తలలో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు.ప్రధానంగా అసెంబ్లీ,పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నుండి తేరుకునే ప్రయత్నం వారు చేస్తుండగానే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా త్వరలో రానున్న పంచాయతీ ఎన్నికలతో పార్టీ పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ఉద్దండులను కకావికలం చేయడంతో వారు గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఆసక్తిని కనబరచడం లేదనే విమర్శలు నెలకొన్నాయి. ఈ క్రమంలో జిల్లాలో కాంగ్రెస్ జోరందుకుంటోంది .అధికార పార్టీలో సర్పంచ్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొనడంతో పాటు పదవుల కోసం బి.ఆర్.యస్ లో కొందరు పార్టీ మారడానికి సిద్ధపడుతున్నారు. ఇక బి.ఆర్.యస్ పార్టీ నుండి కొన్ని చోట్ల మినహా అత్యధిక ప్రాంతాలలో అభ్యర్థులు ఎవరా..? అనే పరిస్థితి తలెత్తుతోంది. ప్రధానంగా జిల్లాలో ఎటు చూసినా కూడా కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల కోసం నాయకులలో సందడి సందడి గా ఉండగా బి.ఆర్.యస్ పార్టీలో మాత్రం నైరాశ్యం కొట్టుమిట్టాడుతుంది.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

- విద్యా వ్యవస్థకు 22,వేల కోట్లు మంజూరు
- నియోజకవర్గంలో కొత్త ,పాత నిధులు మంజూరు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం పాఠశాల ప్రారంభమైన తర్వాత రెండు, మూడు నెలలకు పాఠ్యపుస్తకాలు అందించేదని విమర్శించారు. రాష్ట్రంలో తొలిసారిగా పాఠశాల ప్రారంభంలోనే పుస్తకాలు ,దుస్తులు పంపిణీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యానందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ. 22 వేల కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు . గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని గుర్తు చేశారు. దశల వారిగా రూ. 600 కోట్లతో అన్ని పాఠశాలను మోడల్ స్కూల్స్ గా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అభయ హస్తంలో ఉన్న ఆరు గ్యారెంటీ పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫా లో మాఫీ చేసి రైతుల ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రుణమాఫీని ఆరు దశలలో వేస్తే బ్యాంకు వడ్డీలకే సరిపోలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజక వర్గాల వారీగా పేదలైన అర్హులకు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో పాత రోడ్లకు రూ. 75 కోట్లతో మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రెండు సంవత్సరాల్లో కొత్త రోడ్ల నిర్మాణం చెప్పట్ట నున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లిఫ్టులు చేపట్టి వ్యవసాయ రంగానికి సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని భరోసాఇచ్చారు .ఈ పాఠశాలకు 10 కంప్యూటర్లు అదేవిదంగా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అలాగే విద్యకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు ఇష్టంతో ఏకాగ్రతతో చదివేవిదంగా నాణ్యమైన విద్యానందించాలని ఉపాధ్యాయులకు సూచించారు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 536 అమ్మ ఆదర్శ పాఠశాలలో 336 గుర్తించిన పనులను పూర్తి చేయడం జరిగిందని అలాగే మిగిలిన పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని ప్రభుత్వ లక్ష్య దిశగా పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, పిడి. మధుసూదన రాజు, డిఈ ఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ భాస్కర్ రావు, డి డబ్ల్యూ ఓ వెంకట రమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీపీ భూ రెడ్డి కళావతి, జడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ రమ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత ఎంఈఓ రాములు నాయక్ విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలతో రాక్షస పాలనను అడ్డుకుంటాం

- అరాచక పాలనకు నిదర్శనం జాజు హోటల్ కూల్చివేత
- మతిస్థిమితం కోల్పోయిన దామోదర్ రెడ్డి
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో నెలకొన్న రాక్షస పాలనను ప్రజా ఉద్యమాలతో అడ్డుకుంటామని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జాజు హోటల్ కూల్చివేతను ఆయన పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేటలో జరుగుతున్న అరాచక పాలనకు మరో నిదర్శనం జాజు హోటల్ కూల్చివేత అని మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్షతోనే ప్రజలు ఓట్లు వేయలేదని ఉద్యోగులను, వ్యాపారులను, ఇతర పార్టీల రాజకీయ నాయకులను ,ప్రాణాలు కాపాడే డాక్టర్లను అందరిపై దాడులు చేయడం జరుగుతుందని విమర్శించారు. రాజరిక పాలనలో లేని అరాచకం రాష్ట్రంలో ప్రస్తుతం సూర్యాపేటలో కొనసాగుతుందని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆధారాలు లేకుండా భవనాలు కూల్చడం ఆనవాయితీగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాజు హోటల్ ఎత్తు ప్రాంతంలో ఉన్నదని సూర్యాపేట సగం కొట్టుకుపోయిన ఇక్కడికి నీళ్ల వచ్చే అవకాశం లేదన్నారు. ఐదు నెలల క్రితం ఎఫ్‌పీఎల్ పరిధిలో ఉందని నోటీసులు ఇచ్చారని ఇది కొత్త నిర్మాణం కాదని 25 ఏండ్లల క్రితం కొనుగోలు చేశారని తెలిపారు. కొందరు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ట్యాంక్ బండ్ అభివృద్ధి చెందడంతో ఆహ్లాదం కోసం వచ్చేవారికి రుచికరమైన ఆహారం అందించేందుకు హోటల్‌గా మార్చి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చి చెరువు కట్టకంటే ఐదారు ఫీట్ల ఎత్తులో తమ హోటల్ ఉందని వారు ఇచ్చిన నోటీసే తప్పని సమాధానం ఇచ్చిన నోటీసుకు సంజయిషి ఇవ్వకుండా కొందరు కూల్చివేతలకు పాల్పడడం అన్యాయమన్నారు. ప్రభుత్వం నుంచి ఏ శాఖకు చెందిన అధికారులు వచ్చి కూల్చారో తెలియదని వారిపై పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఇక రెడ్ హౌస్ వైట్ హౌస్ అంటూ ఏమీ లేవని ఒక బ్లాక్ హౌస్ మాత్రమే నరక కుపంగా ఉందని అధికారులను అక్కడకు పిలిచి ఒత్తిళ్లకు గురిచేసి ఆదేశాలు ఇవ్వడం మాజీమంత్రి దామోదర్ రెడ్డి కి పరిపాటిగా మారిందని ఆరోపించారు.అధికారులు నిబంధనల ప్రకారం పని చేయాలి తప్ప దారిన పోయే దానయ్యలు చెబితే కూల్చివేతలకు పాల్పడవద్దని హితవు పలికారు. మూడుసార్లు ప్రజలు బుద్ధి చెప్పిన సోయి రాకుండా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మతిస్థిమితం తప్పే ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు.అధికారం వస్తే మంచి పనులు చేయాలి కానీ దాడులు దౌర్జన్యాలు చేస్తామనడం ఓట్లు వేయని వారిని హింసకు గురి చేస్తామనడం సరికాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలకు పాల్పడిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈ విషయమై కలెక్టర్, ఎస్పీలకు విన్నవిస్తామని పేర్కొన్నారు.వందేళ్ల క్రితమే తిరుగుబాటు చేసిన చరిత్ర సూర్యాపేటదని ప్రజా ఉద్యమంతో రాక్షస చర్యలను ఎదుర్కొంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జెడ్పిటిసి జీడి భిక్షం, కౌన్సిలర్ తహెర్ పాషా, మాజీ గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి ప్రకాష్, మారిపెద్ది శ్రీనివాస్, ఆకుల లవకుశ, తూడి నరసింహ రావు, బెల్లంకొండ యాదగిరి, సునీల్ రెడ్డి,సందీప్, సుంకరి రమేష్ , మద్ది శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రానికి చెందిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ కరుణ శ్రీ దంపతుల కుమార్తె చిన్నారి వనన్య జన్మదిన వేడుకల లో శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారితో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూ రెడ్డి కళావతి ,జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పగ్గిల్ల అశోక్ రెడ్డి కొంపెల్లి మల్లారెడ్డి చురకంటి చంద్రారెడ్డి, బొడ్డుపెల్లి అంజయ్య, గుర్రం సత్యనారాయణ తీగల మల్లారెడ్డి మరాఠా రామస్వామి బాణాల సుదర్శన్ రెడ్డి చక్రయ్య బత్తుల నాగమల్లు, పాండవుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు .

అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం బోధించే అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికశాస్త్రం పాఠశాల స్థాయిలో బోధించే అధ్యాపకులకు నెలకు 18 వేల రూపాయలు కళాశాలలో భౌతిక శాస్త్రం బోధించే అధ్యాపకులకు 23 వేల రూపాయలు వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు ఆసక్తి గల గలవారు కాంట్రాక్ట్ నెంబర్ 9866559719 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.



భవిత కేంద్రంలో ఘనంగా బడిబాట

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శనివారం మండలంలోని భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా భవిత కేంద్రంలో విద్యార్థులను ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఏ.వాణి విద్యార్థులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శాంతయ్య మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారికి అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించి బోధిస్తామని శారీరక మానసిక వికలాంగులకు అవసరాలకు తగ్గట్టుగా విద్యను అభ్యసించేలా చేసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ సౌకర్యం కలదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎం.పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు బొజ్జ అంజయ్య, కాటి సత్తయ్య, కాటి వెంకన్న పాల్గొన్నారు.



అభాగ్యుని మృతదేహానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పిడుగు వెంకటరెడ్డి(55) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు.దహన సంస్కారాలు నిర్వహించేందుకు కుటుంబసభ్యులు ఎవరూ లేకపోవడంతో విషయం తెలుసుకొని అభాగ్యుని అంత్యక్రియలు నిర్వహించేందుకు దొరకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చౌడం హనుమంతరావు మానవత్వాన్ని చాటుకొని అంత్యక్రియల నిమిత్తం శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించారు. మానవత్వం కనుమరుగవుతున్న ఈ రోజుల్లో హనుమంతరావు చేసిన సామాజిక సేవను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బీమాల బ్రహ్మం, సోందు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిగా నిలచిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం పట్టణంలో వర్తక సంఘం భవన్‌లో ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణాతరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రపంచంలో దోపిడీ, పీడన, వివక్ష, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు.దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమేనని, అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్‌ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు నడుస్తున్న ఇచ్చిన ఆరు హామీలలో కేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని విమర్శించారు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే క్లాసును సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు బోధించారు. మధ్యాహ్నం పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే క్లాసును తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు బోధించారు.ఈ తరగతులకు ప్రిన్సిపల్‌గా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, జె నరసింహారావు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, కోదాడ మండలం కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి చినరాములు, డాక్టర్ సూర్యనారాయణ, కుక్కడపు నలిని, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించాలి

- సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య


నవతెలంగాణ-కోదాడరూరల్



వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య అన్నారు.శనివారం ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ, అవగాహనా దినోత్సవం సందర్భంగా సమస్యలపై ఆర్డీఓ సూర్యనారాయణకు వారి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఇటీవల కాలంలో వయో వృద్ధుల పై వేధింపులు, దాడులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబసభ్యులు, బంధువుల నిరాదరణకు గురై వయోవృద్ధులు రోడ్ల పాలవుతున్నారన్నారు. వయోభారంతో తమ పనులు తాము చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వయోవృద్ధుల సమస్యలపై స్పందించి నిరాదరణకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వయోవృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్నారు. వైద్యశాలల్లో వయోవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.వారిని హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, కార్యదర్శి వెంకటేశ్వరరావు, రంగారావు, జాన్ షరీఫ్, రుక్ముద్దీన్, జానకి రెడ్డి, హరిబాబు,శోభా, భ్రమరాంబ, మట్టపల్లి రావు, నరసయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్



మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు శనివారం మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవిలను కలిసి విన తిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసు కువెళ్లారు. పురపాలక సంఘంలో చాలా సంవ త్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామని, పెరు గుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అను గుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మెన్, కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి కుడుముల గోపి, యలమర్తి వెంకటేశ్వర్లు, నాగమణి, ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ, నాగరాజు, లింగమ్మ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-పాలకవీడు

సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలంలో, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కొరకు అధికారులు శనివారం స్థల పరిశీలన చేశారు. భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి, ఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశానుసారం మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర నిర్మాణాలు జరపనున్నట్లు అధికారులు తెలిపారు. వీటి నిర్మాణం మంజూరు కోసం అంచనా ప్రతులను మంత్రి కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న అనువైన ప్రభుత్వ భూమిని అవసరం మేరకు వీటి నిర్మాణాలకు వాడనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ. లక్ష్మి, ఎంపీపీ భూక్యా గోపాల్, మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్,ఎస్సై లక్ష్మీనర్సయ్య, ఎంపీఓ దయాకర్, మండల సర్వేయర్ ఖాజామొహినుద్దీన్, పంచాయతీరాజ్ ఏఈ ఎస్.ప్రదీప్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

ఫైర్ ఎస్ఐకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన అబ్దుల్ హమీద్ యాదగిరిగుట్ట ఫైర్‌స్టేషన్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన్ను మండలకేంద్రంలోని జామియా మస్జీద్‌లో మస్జీద్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆలేరుకు చెందిన హమీద్ ఎస్ఐగా ప్రమోషన్ పొందడం ఆలేరుకే గర్వకారణమన్నారు.2008 బ్యాచ్‌కి చెందిన భువనగిరి, దేవరకొండ డివిజన్‌లలో గతంలో పనిచేశారు. ప్రజలకు సమాజానికి సేవ చేస్తూ ఆలేరుకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్, అక్బర్, నేహాల్, చాంద్‌పాషా, ఖాదర్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను శనివారం బొమ్మలరామారం మండల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం బాలకృష్ణ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు సమస్యల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశోక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజల విశ్వాసం కోల్పోయిన బీజేపీ

- రైతు రుణమాఫీని చేసి రైతు బీమాను అమలుచేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో వైఎస్సార్ గార్డెన్‌లో ఆ పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జూన్ 15,16 రెండు రోజులపాటు జరుగుతాయని తెలిపారు.మొదటిరోజు శిక్షణ తరగతుల ప్రారంభసూచికంగా పార్టీ అరుణపతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు సంగు నరేందర్ అవనతం చేశారు.అమరవీరులను స్మరిస్తూ పూలమాలలు వేసి ప్రజానాట్యమండలి కళాకారుల పాటలతో నివాళులర్పించారు.జిల్లా శిక్షణా తరగతుల ప్రారంభ సభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షత వహించారు.శిక్షణ తరగతులకు 250 మంది జిల్లా నుండి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు బీజేపీ 400 సీట్లతో అధికారంలోకి వస్తామని చెప్పి ఎన్నికల ఫలితాలు చూస్తే ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో 10 సంవత్సరాలు పరిపాలన కొనసాగించిన బీజేపీని ప్రజలు విశ్వసించలేదన్నారు.ఉత్తరప్రదేశ్‌లో రామమందిరం నిర్మాణాన్ని రాజకీయ ప్రచారంగా నిర్వహించిన బీజేపీ తక్కువ సీట్లు పొందగలిగిందని



అన్నారు. పది సంవత్సరాలు పరిపాలన చేసిన ప్రజా సమస్యలను తీర్చలేదని వారన్నారు.43.31 శాతం ఓట్లు ఎన్డీఏ కూటమికి ఓట్లు వచ్చాయని, 41.69 శాతం ఓట్లు ఇండియాకూటమికి ఓట్లు వచ్చాయని ఎన్డీఏ కూటమికి, ఇండియా కూటమికి 1:7శాతం ఓట్ల తేడా ఉన్నదని వారన్నారు. మూడోసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి, మోడీకి ఎదురుదెబ్బతో సీట్లు తగ్గాయన్నారు.ఉత్తర భారత దేశంలో రైతాంగ, కూలి ఉద్యమాలను నిరంతరంగా జరిగిన ఫలితంగానే అక్కడ బీజేపీ నిలువరించిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.రైతు రుణమాఫీని హామీని అమలు చేయాలని, రైతు భరోసా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు తెలిపారు. నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగా నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ,సిరిపంగ స్వామి, గంగాదేవి సైదులు, బూరుగుకృష్ణారెడ్డి, దయ్యాల నర్సింహ, బొలగాని జయరాములు, బొల్లు యాదగిరి, శ్రీనివాసచారి, ఎండి పాషా, ఇక్బాల్, జిల్లెల పెంటయ్య గుండు వెంకటనర్సు, పగిళ్ల లింగారెడ్డి, గడ్డం వెంకటేష్ బొడ్డుపల్లి వెంకటేష్, అవ్వారి రామేశ్వరి, రాములమ్మ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సంగునరేందర్, గద్దె నర్సింహ, నాయకులు గంధమల్ల మాతయ్య, వల్దాస్ అంజయ్య, బందెఎల్లయ్య, పార్వతి బాలకృష్ణ, బండిరవి, వనం రాజు, చింతల శివ, దండుగిరి కల్లూరి నాగమణి, కొండమడుగునాగమణి, మాటూరి కవిత, కొత్త లక్ష్మయ్య, పాలడుగు రవి పాల్గొన్నారు.



సింగిల్‌విండో చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పేలపూడి వెంకటేశ్వర్లును హైదరాబాద్‌లో శనివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పేలపూడి సత్యనారాయణచౌదరి,పైళ్లసోమిరెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మనగంటి జోజీ,మాజీసర్పంచ్ పేలపూడిమధు తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాక జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా వేణుగోపాల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వేణుగోపాల్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని 2017-2018 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులకు స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2017-18 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

నవతెలంగాణ-మోత్కూర్

ప్రాథమిక పాఠశాల మోత్కూర్(అంగడి బజార్)లో ఒకటవ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందన్నారు.మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులను కోరారు.విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై, బాగా చదువుకుని కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ,మంచిపేరు తేవాలని కోరారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్‌రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ ఎండి.జమీలా, ఉపాధ్యాయులు కె.అరుణ, బి.లలిత, కె.సౌజన్య, అంగన్వాడీ టీచర్ శోభ ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎన్నికలహామీలు అమలు చేయాలి'

నవతెలంగాణ-మోత్కూర్

ఎన్నికలకు ముందు వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేల చొప్పున పెన్షన్ పెంచి, వందరోజుల్లో అమలు చేస్తామని ఆశపెట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, ఆరు నెలలు గడచినా, పాతపద్ధతిలోనే రూ.2016 ఇవ్వడం సరికాదని, ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన మోత్కూర్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కాంగ్రెస్ నాయకుల పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల కృష్ణగౌడ్ జన్మదిన వేడుకలను శనివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిచే కేకులు కట్ చేయించి, తినిపించి పంపిణీ చేశారు.పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, గుత్త నరసింహారెడ్డి, ఎండి నాసర్, ఎండి అక్రమ్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, కక్కిరేణివిజయ్, సాల్వేరులింగం, నోములప్రవీణ్, సల్ల సత్యప్రకాష్, బట్టే సంతోష్, గురుకు శివ, తదితరులు పాల్గొన్నారు.

పేదలు, మహిళల అభివృద్ధికై జీవితాంతం కృషి చేసిన జూపల్లి రాధ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామీణ పేదలకు విద్య వైద్యం ఉపాధి కల్పించాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఎర్రజెండా సీపీఐ(ఎం) నాయకత్వంలో జరిగినా అనేక పోరాటాల్లో ముందుండి పనిచేసి ఆదర్శవంతమైన నాయకురాలు జూపల్లి రాధ అని,ఆమె ఆశయ సాధనలో ప్రజా ఉద్యమాలను ఉధృతంగా కొనసాగిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో శుక్రవారం రాత్రి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జూపల్లి రాధ 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాధ సామాన్య కుటుంబంలో పుట్టి సీపీఐ(ఎం) నాయకత్వంలో అనాజిపురం గ్రామంలో జరిగిన అనేక కూలీ, భూమి పోరాటాలలో ముందుండి పని చేశారన్నారు. గ్రామంలో విద్యా కమిటీ చైర్మెన్‌గా గెలిచి అందరికీ ఉచిత విద్య అందాలని, నాణ్యమైన విద్యను గ్రామీణ పేద విద్యార్థులకు అందించాలని, హైస్కూల్ స్థాయి వరకు గ్రామంలో విద్య అందించాలని కోరుతూ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాల్లో ముందుండాలని మహిళలను చైతన్యపరిచిన దాంట్లో రాధ పాత్ర గొప్పదన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ప్రజా ప్రతినిధులను గెలిపించే దాంట్లో ముందుండి పనిచేసి గెలిచిన తర్వాత గ్రామ సమగ్రాభివృద్ధి కోసం



చనిపోయే వరకు పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలసంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ బొల్లెపల్లికుమార్, నాయకులు ఎండి.జహంగీర్, అబ్దుల్లాపురం వెంకటేష్, ఏదునూరి వెంకటేష్, మాజీ పాలసంఘం చైర్మెన్లు కదారి కృష్ణ, గంగనబోయిన పాండు, బాలనరసింహా,మాజీ వార్డు సభ్యులు పిట్టల వెంకటేశ్, ఏదునూరి జమ్మయ్య శ్రీనివాస్, అఫ్జల్, నారగోని బాలరాజు, ఆకుల భిక్షపతి, గంగదారి రాజు, గంగనబోయిన రాజు, బొల్లెపల్లి కిషన్, అజ్జు, మైలారం శివ, బొల్లేపల్లి ప్రవీణ్, మడిపడగ వెంకటేష్, బాలయ్య కోట ఉమేష్, ఎదునూరి సురేష్, గణేష్, పన్నాల రేణుక, మడిపడగరాణి, శంకర్, రామచందర్, మహేందర్, వెంకటస్వామి, సత్యనారాయణ, పోషాలు, కుటుంబసభ్యులు భర్త జూపల్లి సత్తయ్య, కుమారులు-కోడలు వెంకటేష్ పూజ నవీన్‌లు పాల్గొన్నారు.

న్యాయవాదవృత్తిలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికిగాను న్యాయవాద వృత్తిలో (03) సంవత్సరాల శిక్షణ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్సీ కులాలకు చెందిన్యాయవాద పట్టభద్రుల నుండి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా తరపున దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.జయపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పోరారు. న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించని ఎస్సీ అభ్యర్థులు అర్హులన్నారు.శిక్షణా కాలంలో నెలకు రూ.3,000ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాలు, కంప్యూటర్, ఫర్నీచర్, లాయర్ డ్రెస్ కొనుగోలు కొరకు ఒకసారి మాత్రమే రూ.50,000 చెల్లించబడునని తెలిపారు.దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది.06.07.2024. లోపు ఆన్‌లైన్ https://telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు కులం,ఆదాయం, మీ సేవా ద్వారా పొంది ఉండాలన్నారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు, ఎల్ఎల్‌బీ మార్కుల జాబితాతో పాటు బార్ కౌన్సిల్ నమోదు (తప్పనిసరిగా) పత్రాలతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, యాదాద్రి భువనగిరి కార్యాలయం, ఎస్. 17, రెండవ అంతస్తు, కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరిలో తేది. 06.07.2024. సా.5.00 గంటలలోపు సమర్పించాలని కోరారు.

అధిక ఫీజులతో జనాలను దోచేస్తున్నారు

నవతెలంగాణ-బొమ్మలరామారం

కార్పొరేట్ విద్యాసంస్థలు సిబిఎస్సి కార్పొరేట్ విద్యా సంస్థల పైన కఠినంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర అధ్యక్షుల కృష్ణానాయక్,జిల్లా అధ్యక్షులు కాత్రోత్ మురళినాయక్ అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు.కార్పొరేట్ విద్య నియంత్రణ ప్రవేట్ లెక్చర ర్ ఆర్గనైజేషన్ వేతనాల కమిటీ వేసి శ్రమ దోపిడీని అరికట్టడంపై ప్రాథమిక విద్యాహక్కు చట్టం పాటించాలన్నారు.ఇష్టానుసారంగాఅధిక ఫీజులు దోచుకుంటూ జనాలను దోచేస్తున్నారని, దీనిపై ఫీజు నియంత్రణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో న్యాయం జరిగే పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రవి, రాజు, రాథోడ్, భరత్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ట్రైయతలాన్ స్విమింగ్,రన్నింగ్,పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ ట్రైయతలాన్ అసోసియేషన్, ఇండియన్ ట్రైయతలాన్ ఫెడరేషన్ సహకారంతో హైదరాబాద్ లోని జీఎంసీ బలయోగి స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈత, సైకిల్ స్వారీ, పరుగుపందెం పోటీల్లో గెలుపొందిన వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైయతలాన్ అసోసియేషన్ అధ్యక్షులు మదన్‌మోహన్, ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, రాష్ట్ర సెక్రటరీ వంగాల శ్రీశైలం , క్రీడల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



సాధారణ బోగీల సంఖ్యను పెంచాలి

- ఐదుసాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ పరికిపండ్ల అశోక్

నవతెలంగాణ-భువనగిరి

ప్రతిరైలులో సాధారణ బోగీల సంఖ్యను పెంచాలని, ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా బోనగిరిలో శనివారం పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఐదు సాధారణ బోగీల కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలను పంపించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.గాంధేయమార్గంలో ప్రజలను చైతన్యం చేస్తూ ఉత్తరాలను పంపిస్తున్నామని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతిరోజు 60 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.సాధారణ బోగీల్లో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రోజువారి ప్రయాణంచేసే ప్రయాణికులు శ్రీధర్, చంద్రశేఖర్, రవి, యాకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బెస్ట్ అవలేబుల్ స్కూల్ పథకం నిధులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ ఆవలేబుల్ స్కూల్ పథకం నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ షెడ్యూల్‌కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవికి హైదరాబాద్ సంక్షేమభవన్‌లో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురపంగ శివలింగం మాట్లాడుతూ పాఠశాలలకు చెల్లించాల్సిన పెండింగ్ ఫీజులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. యూనిఫామ్స్ఇవ్వమని, అలాగే పాఠ్యపుస్తకాలు ఇవ్వమని చెబుతున్నారని అడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

అందుబాటులో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు

- ఏడీఏ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ శాఖ పరిధిలో రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్‌రావు తెలిపారు.ఆలేరు మండలకేంద్రంలో శనివారం మన గ్రోమోర్, లక్ష్మీనర్సింహా విత్తనాలు, ఎరువుల దుకాణాల గోడౌన్లలో విత్తనాల, ఎరువుల స్టాక్స్‌ను ఆలేరు ఏడీఏ వేంకటేశ్వరరావు ఏఓ దీప్తితో కలిసి తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలో గత సంవత్సర పంటల విస్తీర్ణ వివరాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం సాగయ్యే పంటల విస్తీర్ణాన్ని అంచనా వేశామన్నారు.ప్రాథమిక అంచనా ప్రకారం 12,100 ఎకరాలలో వరి పంట ప్రధానంగా 4,735 ఎకరాలను పత్తి పంట సాగవనున్నట్లు అంచనా వేశామన్నారు. రైతులు విత్తనాలు ఎరువులు మరియు పురుగు మందులును అధీకృత లైసెన్సు కలిగిన డీలర్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కొన్న తర్వాత బిల్లు రశీదును తప్పకుండా తీసుకోవాలని పేర్కొన్నారు. డీలర్లు ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువగా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,దుకాణయజమానులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జెడ్పీ ఫ్లోర్‌లీడ్ కుడుదుల నగేశ్ హైదరాబాదులోని మంత్రి చాంబర్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.పూలబోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుడుదుల నగేష్ సన్నిహితులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



అదేవిధంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఏజాజ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎగిడి శ్రీశైలం, పీఏసీఎస్ డైరెక్టర్ కే.సాగర్‌రెడ్డి, నాయకులు తుంగకుమార్, బీజని భాస్కర్,కందగట్ల నరేందర్, కుళ్ళ నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్,పోరాల్ల సతీష్‌కుమార్, అంగడి ఆంజనేయులు, ద్వారాపు శంకర్, సంతోష్, దుడలనాగరాజు, దడిగే అనిల్, కాసుల భాస్కర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-అడ్డగూడూరు

ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో లోయర్ డెవలప్‌మెంట్ అసిస్టెంట్ క్రాంతికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, మండలనాయకులు తలాల సాయి, చిప్పలపల్లి బన్ని ఉన్నారు.

జాతీయస్థాయిలో ఉత్తమసైన్స్ ప్రాజెక్ట్‌గా ఎంపిక

నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి కుమ్మరి శ్రావణి 2019లో ఇన్‌స్పైర్ పోటీలలో తాను ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టును జాతీయస్థాయిలో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఆ ప్రాజెక్టు కు సంబంధించిన పేటెంట్ హక్కులు భారత ప్రభుత్వం చేత పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రేమజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా అధ్యాపకుల బృందం విద్యార్థిని అభినందిస్తూ సన్మానించారు. సందర్భంగా మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం 2024 - 25 బడిబాట కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థిని శ్రావణి అభినందించడం జరిగిందని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను వారు అభినందించారు. బీబీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధునికమైన విద్య బోధన, మౌలిక సదుపాయాలతో కూడిన బీబీనగర్ పాఠశాల సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని నూతన అడ్మిషన్స్ కొనసాగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో న్యాయం చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయరాములు కోరారు. శనివారం మండలకేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు, బదిలీలు చేపట్టడం హర్షణీయమన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల సీనియారిటీ లిస్ట్‌లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు మెరిట్‌లో ఉన్నప్పటికీ అడక్వసి పేరుతో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జానపాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.



బాటను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని పాత సంజీవయ్యనగర్ (హరిజన వాడ) లో అనేక దశాబ్దాలుగా ఉన్న బాటను చుట్టుపక్కల వారు కబ్జా చేసి అడ్డుగా గోడ కట్టినందున రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నాయని, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వెంటనే కబ్జా నుండి బాటను రక్షించి, గోడను కూల్చివేసి బాటను పునరుద్ధరించాలని కోరుతూ శనివారం కాలనీవాసులు తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో గురుకు శివ, గాదె సురేష్, గాదె యాదయ్య, గురుకు నర్సింహ, గాదె నర్సింహ, మేడి శ్రీను, మేడి మంజుల, మేడి అంజమ్మ, మేడి చంద్రమ్మ, గాదే వసంత, గాదే లక్ష్మమ్మ, గాదె సైదులు, గాదే ప్రశాంతి గారి పద్మమ్మ గాదే శైలజ, గాదే చిన్నశ్రీను ఉన్నారు.



సేవాభావంతో ముందుకెళ్తున్న నివేదితారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన కామి శెట్టి సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొనిఆ కుటుంబానికి అండగా ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీజేపీ నాగార్జున సాగర్ నియోజకవర్గం ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి అంత్యక్రియలు అనంతరం శనివారం భోజనాలు పంపించారు.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకు తన ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని పిలుపునిచ్చారు.



ఈసందర్భంగా మాట్లాడుతూ మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే నని భగవంతుడు ఇచ్చిన సంపదలో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో బక్రీద్‌ను జరుపుకోవాలి

• ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



శాంతియుత వాతావరణంలో బక్రీద్‌ను జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు సోమవారం బక్రీద్ పండుగ మతసామరస్య భావనతో జరుపుకోవాలన్నారు.అలాగే గోవధ నిషేధమన్నారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

• డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

దేశంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ గార్డెన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్‌కార్డులు రద్దు చేసివారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టించడ మేనన్నారు.ఫలితంగా నీట్ ర్యాంకులు తారుమారై గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు.నీట్‌పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయకుండా ఎన్‌టీఏ ఏకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్‌ర్యాంకులు వచ్చాయన్నారు.



రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని, వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడమే అవుతుందన్నారు.రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్‌టీఏను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో ఆరేండ్ల అమ్మాయిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని,రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, కవుడే సురేష్, దయ్యాల మల్లేష్, చెన్న రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు బొనగిరి గణేష్, గడ్డం లక్ష్మీపతి పాల్గొన్నారు.



పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.యం.ఆర్ షాపింగ్ మాల్ లో పనిప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం ప్రాముఖ్యత తెలియచేస్తూ పదిమందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత పిర్యాదుల కమిటీ ఏర్పాటు గురించి స్థానిక పిర్యాదుల కమిటీ అవశ్యకత కమిటీల పనితీరు గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ సతీష్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని ,షాపింగ్ మాల్ అసిస్టెంట్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డివిజన్ మేనేజర్ సంయుక్త ,సిబ్బంది పాల్గొన్నారు.



తెప్పలమడుగులో బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో తెప్పలమడుగు గ్రామంలో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలను వీడి సుమారుగా 50 కుటుంబాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికీ గులాబి కండువా కప్పి బిజెపిలోకి సాధారంగా అహవ్వానించారు. ఈ సందర్భంగా మన్నెం రంజిత్ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసి పార్టీ జెండాను తెప్పలమడుగు గ్రామంలో ఎగర వేయాలని కోరారు.చేరిన వారిలో తరి పెద్ద నాగయ్య, ఐతబోయిన సైదయ్య, యాదాల యాదయ్య, తరి చిన నాగయ్య, తరి యర్రయ్య, ఈరబోయిన లక్ష్మయ్య, అర్రూరి సత్యనారాయణ, మేడి కోటేష్, పల్లెబోయిన రాంబాబు, జానపాటి కోటేష్, పల్లెబోయిన నాగయ్య, మన్నెం మల్లేష్, పల్లెబోయిన రామకృష్ణ, పల్లెబోయిన శివ, తరి కొండల్, తరి వెంకటేష్, దోరేపల్లి మట్టయ్య తరి కోటేష్, తరి శ్రీకాంత్, నేతాల శివ, అర్రూరి శివ, దోరెపల్లి లింగయ్య, ఈరబోయిన గణేష్, పల్లెబోయిన కోటేష్, తరి రాజశేఖర్, నరందాసు రమేష్, తరి నాగరాజు, తరి రమేష్, దోరేపల్లి గిరి, తరి అజయ్, రావులపాటి రాము, తరి అజయ్, కొండ అంతయ్య మద్దిమడుగు సుబ్బయ్య, దోరెపల్లి ముత్తయ్య, ఈట రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చలమల్ల వెంకటరెడ్డి, బిజెపి నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, బిజెపి పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, బూత్ అధ్యక్షుడు ఈట ప్రభాకర్, బీజేవైఎం పెద్దవూర మండల అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, ఈరబోయిన రమేష్, ఆడపోజు భీష్మా చారి మరియు గ్రామ పెద్దలు యువకులను పాల్గొన్నారు.



సంరక్షణ యువత అసోసియేషన్ అధ్యక్షునిగా గణేష్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రంలో శనివారం సంరక్షణ యూత్ అసోసియేషన్ 19వ వార్షికోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మోటే గణేష్, ఉపాధ్యక్షులుగా కొండే వెంకటేష్, గొరిగే విష్ణు, ప్రధానకార్యదర్శిగా గొరిగే, ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా చిందంవేణు, బండ మల్లికార్జున్, మోటే బీరప్ప, పల్లె ఉమామహేశ్వర్, ఏనుగు అచ్చులును ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈతాకుల క్రాంతి కుమార్, మిర్యాల మల్లేష్, మోటే రమేశ్, మోటే మహేష్, బండ గణేష్, బెడదా శేఖర్, కాడే నాగేష్, గొరిగే గణేష్, కాటం రమేష్, బండ శ్రీశైలం, చిందం ఉపేందర్, గొరిగే రాజు, చిన్నం బాలరాజు, గొరిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో శ్రీ కనకదుర్గాదేవి జాతర

నవతెలంగాణ-ఆలేరు

ఆలేరులో శ్రీ కనకదుర్గాదేవి 9వ వార్షికోత్సవం శనివారం ఉదయం 10 గంటలకు ఆలయ పూజారి ఆలేటి రంగన్న పంతులు ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మెన్‌వస్పరి శంకరయ్య దంపతులు ప్రత్యేకంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజవర్గ ప్రజలు శాంతిసౌఖ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయచైర్మెన్ కొల్పుల హరినాథ్ 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అమ్మవారి ఉత్సవాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని కోరారు.శనివారం అమ్మవారికి అభిషేకం కలశస్థాపన అర్చన తీర్థప్రసాద వితరణ అనంతరం చండీయాగం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కట్కూరి లక్ష్మీ



పూజలు చేస్తున్న కట్కూరి నరేందర్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ హరినాథ్

నరేందర్‌రెడ్డి ప్రత్యేకంగా పూజలు జరిపారని చెప్పారు.16వ తేదీ ఏడు గంటలకు నిత్య పూజ నారాయణం,అమ్మవారి హోమం శ్రీ



భిక్షమయ్యగౌడ్‌కు దేవుని పటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

కనకదుర్గాదేవి మల్లీశ్వరస్వామి వారి కల్యాణం,17వ తేదీన అమ్మవారి బోనాలు, 18వ తేదీన వనభోజనాలు నాలుగు రోజులపాటు కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఆలేరు పట్టణ పరిసర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ ఉత్సవాలలో ప్రధాన భూమిక హోమఖర్చులు అన్నప్రసాద వితరణకు దాతలు కట్కూరి లక్ష్మీ నరేందర్‌రెడ్డి దంపతులు అమ్మవారిపై ఉన్న భక్తితో నిర్వ హించడానికి ముందుకొచ్చారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఉత్సవాలలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీధర్, దంపతులు కట్టెదముల నర్సిరెడ్డి దంపతులు, బెల్దేవెంకటయ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనగా ఆలయ కమిటీ సభ్యులు బేతి రాములు, కట్టెగుముల సాగర్, సందుల సురేష్,మంగ నరసింహులు, తునికి దశరథ,గార్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తరచూ రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యం

• లయిన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిగిరెడ్డి సంజీవరెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

తరచూ రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారిని అవుతామని లయిన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిగిరెడ్డి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్ అన్నారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరంతో పాటు ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 మంది ద్వారా 48 మెట్ల రక్తసేకరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యం సంపాదనిస్తే రక్తదానం సంతృప్తిని స్తుందని తెలిపారు. ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, దూరప్రాంతాలకు వెళ్లకుండా ఆరోగ్యపరీక్షలు చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ యశోధ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో మేనేజర్ ఏ.వాసుకిరణ్‌రెడ్డి, క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీధర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ జయ సాయిరాం, ఆర్థోపెటిక్ డాక్టర్ ప్రతిభ, గైనిక్, జనరల్ సర్జన్ డాక్టర్ సంతోష్, డెంటల్ డాక్టర్ సమీర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నితిన్ చంద్ర పాల్గొని రోగులను పరీక్షించారు.రాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, ఈసీజీ, సెకండ్ టెక్నో, ఐ చెకప్, డెంటల్ చెకప్‌లు చేశారు. నల్గొండ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్వీవి రాములు, నిర్మల, అనిత, సైదులు, శ్రీను పాల్గొని రక్తసేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయిన్ జెడ్సీ బొడ్డు శంకరయ్య వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు, డీసీలు బొడ్డు వెంకటేష్, బోగోజు గోవర్ధనాచారి, కళ్లెం అనంతరెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, కొంపల్లి విజయనందం, ఐలయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, పున్న రమేశ్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ప్రభాకర్, రాపోలు నర్సింహ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



అవినీతిని వెలికితీస్తాం

• కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల్లో జరిగిన వందల కోట్ల రూపాయల అవినీతి ని వెలికి తీస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాలనుండి మున్సిపాలిటీ లో జరిగిన కేటాయింపుల ,చెల్లింపుల వివరాలు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్ ల బృందం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో హరిత హారం, మొక్కల కొనుగోలు, నర్సరీ ల నిర్వహణ పేరుతో 2014 నుండి వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శించారు.పట్టణం లో నర్సరీ లు నిర్వహిస్తూనే బయటి ప్రాంతాల నుండి మొక్కలు ఎందుకు కొనుగోలు చేయాల్సి వచ్చిందని వారు ప్రశ్నించారు. ఏ సంభందం లేనిదే నాటి మంత్రి మొక్కల కాంట్రాక్టర్ ఇంట్లో జరిగిన శు భాకార్యానికి వెళ్లి రెండు రోజులు ఉన్నారని, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని, ట్రాక్టర్ ల కొనుగోలు కాంట్రాక్టు బీఆర్ఎస్ నాయకుని కి ఇచ్చి నాసిరకం ట్రాక్టర్ లను కొన్నారని ఆరోపించారు. కొంతమంది బీఆర్ఎస్ కౌన్సిలర్ లకే మ్యాన్ పవర్ ఏజెన్సీ కాంట్రాక్టు ఇచ్చి నిరుద్యోగుల దగ్గర ఒక్కొక్క ఉద్యోగానికి 2 నుండి 3 లక్షలు తీసుకున్నారని విమర్శించారు. పనులు చేయకుండానే చేసినట్లు బిల్లులు పెట్టి సీఎస్ఆర్ ఫండ్స్ ఖాతా లో కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. కాంటాక్టర్ లు చేయి తడిపితే కానీ నాటి నేటి చైర్‌పర్సన్ లు బిల్లులు పాస్ చేసేవారు కాదని, ప్రతి పనిలో నాటి నేటి చైర్‌పర్సన్‌లు చేతి వాటం ప్రదర్శించారని ఆరోపించారు. అంతే కాకుండా 2015,2017,2019,2021,2023 సంవత్సరాలలో జరిగిన దూరజపల్లి జాతర సందర్భంగా మున్సిపాలిటీ నుండి కేటాయించిన నిధులు పక్క తోవ పట్టాయని విమర్శించారు. ఒక బీఆర్ఎస్ కౌన్సిలర్ అప్పటి కమీషనర్ కలిసి జాతర నిధులను కాజేసారని దానికి సంబంధించిన ఆధారాలున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , మున్సిపల్ శాఖ చూస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ కంపోట్రోలర్ అండ్ ఆడిటర్ కు ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు వేములకొండ పద్మ నామ అరుణ, రాపర్తి శ్రీనివాస్ గౌడ్ దారావత్ రవి, అన్నెపర్తి రాజేష్, ఎలిమినేటి అభినయ్, ఆనంతుల యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్, కుంభం రాజేందర్, చిరివెళ్ల శభరి,మకట్ లాల్, లింగ నాయక్ పాల్గొన్నారు.





డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి నుండి మర్యాల డబుల్ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మండలంలో రోడ్లు మంజూరయ్యాయన్నారు.చీకటిమామిడి నుండి మర్యాల వరకు అనేక రోజుల నుంచి ఈ రోడ్డు వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, డబుల్ రోడ్డు నిర్మాణం వల్ల ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్,నాయకులు నారాయణరెడ్డి,శ్రీశైలం,బాల్‌రెడ్డి, కర్నాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి,చక్రి, ఐలేష్, గోపికృష్ణ, బాబు, బాలకృష్ణ తదితరు నాయకులు పాల్గొన్నారు.



నల్లాలు వేసి పదేండ్లైనా చుక్క నీరు రాలేదు

నవతెలంగాణ-కోదాడరూరల్

నల్లాలు వేసి పది సంవత్సరాలవుతున్నా చుక్క నీరు రాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలపరిధిలోని చిమిరియాల గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేశారు.ఇప్పటివరకు చుక్క నీరు రాలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. పథకాలు కాంట్రాక్టర్లకు వరంలా మారాయని కాంట్రాక్టర్ల కోసం పథకాలు ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ 3 మంచినీరు ట్యాంకులను నిర్మించారు అని. వాటిలో ఒక దానిని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుని బోర్ల ద్వారా వచ్చిన నీటిని ఆ ట్యాంకు ద్వారా గ్రామానికి సరఫరా చేస్తుందని, మిగిలిన రెండు మిషన్ భగీరథ ట్యాంకులు వృథాగా ఉన్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ పథకం నీరుగారి పోతుందని ఆరోపిస్తున్నారు. ప్రజల సొమ్ము ఈ విధంగా దుర్వినియోగం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు చుక్కనీరు కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.మిషన్ భగీరథ పథకం కోసం గ్రామాలలో ఉన్న రోడ్లను సైతం గుల్ల చేశారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాలలో మిషన్ భగీరథ పథకం అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పదేండ్లైనా చుక్క నీరు రాలేదు

ఆదినారాయణ-చిమిర్యాల

మాజీ సర్పంచ్ మిషన్ భగీరథ పథకం ద్వారా నల్లాలు వేసి పదేండ్లవుతుంది.ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. పాతనల్లాల ద్వారానే ఇప్పటికీ గ్రామపంచాయతీ వారు నీళ్ల సరఫరా చేస్తున్నారు.మిషన్‌భగీరథ ట్యాంకులు వృథాగా ఉన్నాయి.దీనికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి నీరు సమృద్ధిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలి.

సహస్రపై లైంగికదాడికి పాల్పడిన నిందితున్ని ఉరితీయాలని రాస్తారోకో

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నాపల్లిలో చిన్నారి సహస్రపై లైంగికదాడికి పాల్పడడంతో గొంతు నులిమి హత్య చేసిన ఉన్మాది వినోద్ మాజేను ఉరితీయాలని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి మాట్లాడుతూ బాధిత సహస్ర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.పాలకులు,



ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా తరచూ ఇటువంటి సంఘటన జరుగుతున్నాయన్నారు. బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు.చిన్నారులపై బాలికలపై లైంగికదాడికి పాల్పడిన వారికి శిక్షలు కఠినంగా ఉండాలని, చట్టాలలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత ఎస్.కె రేష్మ,ఎస్ కె మేర, ఇందిరాల సంధ్య, జడ వెంకటమ్మ, లక్ష్మీ, కె.వీరమ్మ, మునగ మంగమ్మ ,పుల్లమ్మ, తిరుపతమ్మ, వీరమ్మ, ఆర్ మంగమ్మ,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చేయాలి

• యువజన సంఘాల జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రయివేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చేయాలని గుర్తింపు లేని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యువజన సంఘాల జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు.సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘు ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో సిబ్బంది లేక విద్యార్థులచే పలు పనులు చేయిస్తూ ఇబ్బందులకు పాల్పడుతున్నారు ఖాళీగా ఉన్న విద్య మండల విద్యాధికారుల పోస్ట్ వెంటనే భర్తీ చేయాలని మండలానికి విద్యాధికారి లేకపోవడం వల్ల ప్రయివేట్ కార్పోరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా యన్నారు. ఇప్పటికైనా విద్యాధి కారులు ప్రయివేట్ పాఠశాలను వెంటనే తనిఖీ చేయాలని అధిక ఫీజు వసూలు చేస్తున్న కళాశాలలు, పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ,అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జై సాయి, నాగరాజు, నవదీప్, వీరేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికల నోటిఫికేషన్

- ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న ఆశావాహులు



నవతెలంగాణ-చండూరు

చేతినిండా పని లేక కరువు కోరల్లో కొట్టుమిట్టాలాడుతున్న చేనేత కార్మికులకు పని భద్రత కల్పించడంపైన ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. కార్మికులకు పని కల్పించడంలో చేనేత సహకార సంఘాలు నిర్వీర్యం అవుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు సైతం రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నాగారం

డప్పు సుధాకర్ అకాల మరణం చెందడంతో అతని కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్ శనివారం పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పిం చారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, దారమల్ల రమేశ్, నిరాటి ప్రవీణ్, డప్పు రవి, రాచకొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కోతులతో ప్రజలు బెంబేలు..

- హడలెత్తిస్తున్న వానరాలు...!
- ఇంటి పైకప్పుల రేకులను పగలగొడుతున్న వైనం
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- మహిళల, చిన్నారుల పై దాడులు



నవతెలంగాణ-పెద్దవూర

అభయారణ్యంలో ఉండాల్సిన కోతులు జనారణ్యంలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఒకటి కాదు. రెండు కాదు. వందలాది కోతులు గుంపులుగా ఇండ్లల్లోకి ప్రవేశించి గ్రామస్తులను హడలెత్తిస్తున్నాయి. మండలంలోని నాయినవాని కుంట,చలకుర్తి, బోనూతల, పర్వేదుల, పాలిత్తండా, కృష్ణపట్టె ప్రాంతాలైన నెల్లికల్, జమ్మనకోట, నాయకునితండా, చింతలపాలెం, సపావట్‌తండా, తిమ్మాయిపాలెం గ్రామాల్లో వందల సంఖ్యలో కోతలు సంచరిస్తూ ఇండ్లల్లోకి ప్రవేశి స్తున్నాయి. మహిళలు, చిన్నారులను భయపెట్టడమే కాక వారిపై దాడులు చేస్తున్నాయి. గ్రామాల్లో చాలా మంది కోతుల వల్ల గాయపడి చికిత్స పొందిన వారు కూడా ఉన్నారు. కోతులను భయపెట్టడానికి టపాకాయలు కాల్చుతున్నా.. ఎలాంటి ఫలితం ఉండడం లేదు. కూరగాయలు, పండ్లతోటలు, దొండ తోటల రైతులు తీవ్రంగా నష్టపెడుతున్నాయి. ఇంటికి వేసిన సిమెంట్ రేకులను ధ్వంసం చేస్తున్నాయి.కుంకుడు చెట్టు తండా పంచాయతీ పరిదిలోని బోనూతల గ్రామంలో వెయ్యికి పైగా కోతులు, నాయినవానికుంట గ్రామం లో 500 పైగా కోతులు ఉన్నాయంటే వారి పరిస్థితి ఎలా ఉందో వారు పడుతున్న కష్టాలు అంత,ఇంతా కాదు. బోనూతల గ్రామంలో అక్కడక్కడ కొండ ముచ్చు బొమ్మలు ఏర్పాటు చేశారు .అయినా కోతుల బెడద తప్పడం లేదు.ఇండ్లలోకి ప్రవేశించి మహిళలు చిన్నారులు పెద్దవాళ్ళు అనే తేడాలేకుండా గాయపర్చు తున్నాయి.చాలా మంది హాస్పిటల్ లో చికిత్స పొందిన సంఘటనలున్నాయి. పంట పొలాల మీద గుంపులు, గుంపులుగా ప్రవేశించి టమాట,బీర,దొండ,బత్తాయి తోటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇండ్లలోకి ప్రవేశించి మహిళలను గాయ పర్చుతునాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలపై కూడా దాడి చేసి గాయాలు చేస్తున్నాయని భయంతో బయటికి వెళ్లాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. అనేకసార్లు మండల సర్వసభ్య సమావేశాలలో ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చినా ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అటవీశాఖ అధికారులు కోతుల బెడద నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కోతులబీర తోటను ధ్వంసం చేస్తున్నాయి-పాకాల ఎల్లయ్య

బోనూతల గ్రామంలో గత అయి దేళ్లగా బీర, దొండ, కాకర, తోటలకు కోతులు గుంపులుగా వచ్చి కాయలు పిందెలు కొరికితిం టున్నాయి. తోట ధ్వంసం చేస్తున్నాయి. కోతుల సమస్యను పరిష్కరించాలి.బీర తోటను కోతులు ఎగబడి కొరికి తింటున్నాయి. వాటిని వెళ్లగొడుతుంటే తిరగ బడుతునాయి.ఏమి చేయాలో అర్థం కావడం లేదు.

కోతుల నుంచి గ్రామస్తులకు రక్షణ కల్పించాలి.
నారాయణమ్మ నాయినవాని కుంట

కోతులు గుంపులు గుంపులుగా వచ్చి ఇండ్లలోకి ప్రవేసిస్తున్నాయి. ఏది కనబడినఎత్తుకెళుతున్నాయి.చిన్నపిల్లలను మహిళలపైదాడి చేసి గాయపర్చుతున్నాయి. సిమెంట్ రేకులు ఇంట్లో వాటర్ పైపులు పగలుగోడుతున్నాయి.దాడి చేసి గాయపర్చూతున్నాయి. కోతుల నుంచి రక్షణ కల్పించాలి.

కోతులను పట్టుకునే బాధ్యత మాకులేదు
ఎఫ్ఆర్ఓ రామేశ్వర్ రెడ్డి సాగర్

కోతులను పట్టుకోవడం మున్సిపాలిటీ లేదా, గ్రామ పంచాయతీ అధికారులదే బాధ్యత. కోతులు బెడద ఉన్న మాట వాస్తవం మున్సిపాలిటీ పరిధిలో ఉంటే మున్సిపాలిటీ, పంచాయతీ పరిధిలో ఉంటే పంచాయతీ అధికాలదే బాధ్యత కోతులు పట్టి మాకు సమాచారం ఇస్తే మేము వాటిని ఎక్కడ వదలి పెట్టాలో అక్కడ వదలి పెడతాము. అంతే కాని కోతులు పట్టుకునే బాధ్యత మాదికాదు.

ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ-చండూరు

ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో ఫీజుల నియంత్రణ చట్టంను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలి అని బిజేవైయం రాష్ట్ర నాయకులు భూతారాజు శ్రీహరి అన్నారు. శనివారం విలేకరితో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారంగా 25శాతం పేద విద్యార్థులకు రాయితీ కల్పించాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది గత పాలకులు విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించారు ఇప్పటి పాలకులు కనీసం విద్యాశాఖ మంత్రి నీ కూడా నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కట్టడిపై మాట ఎత్తకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఫీజులు పెంచుతారని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అధిక ఫీజుల వసూళ్ళను అరికట్టే విధంగా కొత్త ఫీజుల నియంత్రణ చట్టని ఏర్పాటు చేయాలని ప్రతి స్కూల్ బయట విద్యాసంస్థలు విద్యార్థుల నుండి తీసుకుంటున్నా ఫీజు పట్టికను నోటీస్ బోర్డులు డిస్ప్లే అందరికీ కనబడే విధంగా ఉంచాలి అని, విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చి పుస్తకాలు యూనిఫారంలు స్టేషనరీ వస్తువులను అమ్ముతున్నారు. అమ్మే పాఠశాలపై యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అని అన్నారు .ప్రభుత్వ విద్యాసంస్థలల్లో ప్రతి సంవత్సరం తరగతులు మొదలైన మూడు నాలుగు నెలల వరకు పుస్తకాలు యూనిఫాం లు అందటం లేదు అని ఈ సంవత్సరం నుంచి ముందుగానే అని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు లేనిచే బిజేవైయం ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డాన్‌టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పలు సేవాకార్యక్రమాలను చేపట్టినట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్, వంగవీటి భరత్ చంద్ర తెలిపారు.అనంతరం ప్రధాన రహదారిపై గల వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు.వాసవి యూత్ క్లబ్ ద్వారా అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలను అందజేయడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్‌చైర్మెన్ బెలిదె భరత్‌కుమార్, నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కల్నల్ సంతోష్‌బాబు త్యాగం చిరస్మరణీయం



నవతెలంగాణ-కోదాడరూరల్

దేశం కోసం కల్నల్ సంతోష్‌బాబు చేసిన త్యాగం చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు.శనివారం సంతోష్‌బాబు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారి పై ఉన్న ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కల్నల్ సంతోష్‌బాబు అని, ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐవీఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్‌రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మెన్ జగని ప్రసాద్,పీఆర్ఓ ఎస్. రమేష్,వై.ఉపేందర్, నాగసైదులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి అనంతచక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటిభరత్ చంద్ర,కే.వెంకన్న, బి.సైదులు, వెంకట లక్ష్మీనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని శ్రీనివాసపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ప్రథమ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి మంగళగిరి సుధాకర్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంస్థ ప్రతినిధులు విద్య ఆవశ్యకతపై అవగాహన, గ్రంథాలయ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్రంలోని పది జిల్లాలో నిర్వహించబడుతుందన్నారు. విద్యాభివృద్ధికై గ్రంథాలయ పుస్తకాల ద్వారా రీడింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చునని, ఉపాధ్యాయుల సంస్థ కోఆర్డినేటర్ల ఆవశ్యకత గురించి వివరిస్తూ, వారి సలహాలు, సూచనలు పాటిం చకుంటూ విద్యార్థులు చదువులో బాగా రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్స్ అనసూర్య, స్వరూప, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మంజు, చిక్కుళ్ళ గోవింద్, రామమూర్తి, జానీబేగం, రవికిషోర్, మాస్టర్ వేణు పాల్గొన్నారు.



క్రిబ్కో ఫర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో క్రిబ్కో ఫెర్టిలై జర్ కంపెనీ వారు రైతుల శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా కాపుగల్లు సంఘం చైర్మెన్ నంబూరి సూర్యం క్రిబ్కో కంపెనీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సేల్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి,కాపుగల్లు వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్ పాల్గొని రైతులకు అవసరమైన ఎరువులు వాటి వాడకం,దాని వలన వచ్చే ఫలితాలను వివరించారు. సేల్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ క్రిబ్కోకు సంబందించిన బయోఫర్టిలైజర్ వాడకం దాని వినియోగం, దాని వలన కలిగే ప్రయోజనాలగురించి వివరించారు.అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్ రైతులకు తగు సలహాలు,సూచనలు చేశారు.అనంతరం రైతులకు కంపెనీ వారు రైతులకు బ్యాగులు, బయోఫర్టిలైజర్స్ బాటిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యకమంలో సంఘం డైరెక్టర్లు,రైతులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బైకు ఢీకొని మహిళ మృతిచెందిన ఘటన శనివారం పట్టణకేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లాల్ సింగ్ తండా నుండి టీవీఎస్ ఎక్సెల్‌పై గుగులోతు సేవా, ఆయన భార్య గుగులోతు అంబలి (42) కలిసి హైదరాబాద్ కు బయలుదేరారు .మార్గమధ్యంలో పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే కొలకాని బాలకృష్ణ బైక్ పై వస్తూ టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టాడు. దీంతో భార్యాభర్తలు కింద పడగా, ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. గుగులోతు సేవా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై డి సైదా బాబా తెలిపారు.

'బాలికను చంపిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆరేండ్ల చిన్నారిపై లైంగికదాడి చేసి హత్య చేసిన ఆ దుర్మార్గుడిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు .కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ కు చెందిన దంపతులు కాట్నపల్లి గ్రామంలోని మిల్లులో ఉపాధి కోసం అక్కడికి వచ్చి ఒక రేకుల షెడ్‌లో నివాసం ఉంటున్నారని తెలిపారు. రాత్రి 11 గంటల సమయంలో బీహార్ రాష్ట్రానికి చెందిన వినోద్ మాజే అనే ఒక నరాంతకుడు అమ్మాయిని ఎత్తుకు వెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో లైంగికదాడి చేసి హత్య చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4.5 కేజీల గంజాయి పట్టివేత

- 11 మందిని పట్టుకున్న పోలీసులు



నవతెలంగాణ-కోదాడరూరల్

ఆప్కారి పోలీసులు జరిపిన దాడులలో 11 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 4.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన సంఘటన శనివారం ఆప్కారి పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి రూట్ వాచ్ పోలీస్ సిబ్బంది వెళ్ళినప్పుడు 11 మంది వ్యక్తులను వివిధ కోడళ్లలో క్రయవిక్రయాలు చేస్తున్న క్రమంలో పట్టుబడ్డారు వారి వద్ద నుండి సుమారు 4.5 కేజీల గంజాయియూడు ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వారిని విచారిస్తున్నట్లు ఆప్కారి సీఐ శంకర్ తెలిపారు.

దొంగల హల్ చల్

- మూడు ఇండ్లలో చోరీ

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం రాత్రి మూడు ఇండ్లలో దొంగలు అల్చల్ చేస్తూ చోరీ చేసిన సంఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రామ్ శివాజీ నగర్, శాంతినగర్ కాలనీలలో కొడి చంద్రయ్య 14 తేదీ రాత్రి 7 గంటల సమయంలో తన భార్య అనారోగ్యం వల్లరామ్ శివాజీ నగర్ లోని తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ హాస్పిటల్ కు వెళ్లాడు.అదే రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంటిలోని చొరబడి ఐదున్నర తులాల బంగారు వస్తువులు ,డెబ్బై తులాల వెండి వస్తువులు ఎత్తుకెళ్లారు. అదే కాలనీకి చెందిన ఎండి .ఖాసిం ఇంట్లోని ట్రంక్ పెట్టె లోని రూ.లక్ష నగదు , పక్కన గల పుల్లూరి సంతోష్ కిరాణం షాప్‌లో గల పెట్ట లోని రూ.35వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట శ్రీను తెలిపారు.

బక్రీద్ పండుగకు తోఫా లేనట్టే?

నవతెలంగాణ-భువనగిరి

ప్రతి రంజాన్ పండుగకు గత ప్రభుత్వ రంజాన్ తోఫాను అందజేసేది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత రంజాన్ తోఫా బంద్ చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. రంజాన్ పండుగ నెలలో ఎంపీ ఎన్నికల కోడ్ ఉన్న సాకుతో ప్రభుత్వం నిరుపేద ముస్లిం మైనార్టీలు లాల్చీ పైజామా, చీర, పంజాబి డ్రెస్ తోఫాను అందజేసే వారు. కాని ఈ ప్రభుత్వ వచ్చిన తరువాత ఎన్నికల కోడ్ నేపథ్యంలో బంద్ చేయడంతో పాటు అప్పట్లో ఎన్నికల కోడ్ ముగిగానే వచ్చే బక్రీద్ పండుగకు ఇస్తామని చెప్పారని పలువురు అంటున్నారు. ఇప్పటి వరకు అలాంటి చర్యలు చేపట్టలేదు. ముస్లిం మైనార్టీ శాఖ అధికారులు ,పలు ముస్లిం సంఘాలు ప్రతినిధులు సంప్రందిచగా ఎలాంటి తోఫాలు రాలేదని చెప్పారు. రంజాన్‌కు ఎన్నికల కోడ్ ఉందని ఇవ్వలేదని తప్పని సరిగా బక్రీద్‌కు ఇస్తారని అందరు భావించారు. కానీ వారి ఆశాలు ఆవిరి అయ్యాయి. భువనగిరి నియోజకవర్గంలో అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సరుకులు సైతం అందజేసే వారు. ప్రస్తుతం అవి లేనట్లే అయిదని పలువురు నిరుపేద ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్టర్ ,బైక్ ఢీ -ముగ్గురికి తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-మద్దిరాల

ప్రమాదవశాతు ట్రాక్టర్ బైక్ ఢీ కొని ముగ్గురికి గాయాలైన ఘటన మండల పరిధిలోని పోలుమాళ్ళ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పోలుమాళ్ళ గ్రామానికి చెందిన బెజ్జంకి రాజు కొడుకులు సాయితేజ, శివతేజ గ్రామం నుండి బైక్ పై స్టేజి వద్దకు వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన కౌంసాని శ్రీనివాస్ రెడ్డి స్టేజి నుండి గ్రామలోకి వెళ్లే క్రమంలో మూలమాలుపు వద్ద బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు క్రింద పడడంతో త్రీవగాయాలు అయినవి స్థానికులు తెలిపారు. గాయాలు అయినా వ్యక్తులను 108 అందుబాటులో లేకపోవడం తో ప్రవేట్ వాహనం లో సూర్యాపేట కు తరలించారు. ముగ్గురికి పరిస్థితి విషమించడంతో అక్కడ నుండి హైదరాబాద్ కు తరలించారాని స్థానికులు తెలిపారు.పోలీస్ లను వివరణ అడగగా తమకు ఎలాంటి పిర్యాదు రాలేదుఅని తెలిపారు.



సంతోష్‌బాబు త్యాగం మరువలేనిది

- కల్నల్ లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశం కోసం కల్నల్ బిక్కుమల్ల సంతోష్ బాబు చేసిన త్యాగం మరువలేనిదని 31 తెలంగాణ బెటాలియన్ అధికారి కల్నల్ లక్ష్మారెడ్డి అన్నారు. సంతోష్ బాబు వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి సతీమణి అదనపు కలెక్టర్ సంతోషి కుటుంబ సభ్యులతో ఆయన కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశం కోసం పోరాటం చేసిన సంతోష్ బాబు పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిమార్గంలో నడవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు, సుబేదార్ మేజర్ మాధవరావు, రిటైర్డ్ మేజర్ శ్రీనివాసరావు, లచ్చు నాయక్, చంద్రయ్య, నాగులు, పాలకుర్తి శేషగిరి రావు, తల్లిదండ్రులు బిక్కుమల్ల ఉపేందర్ మంజుల, తల్లాడ వెంకటేశ్వర్లు దంపతులు తదితరులు పాల్గొన్నారు.